# ఒప్పందం



ద్వివేదుల సోమనాథశాస్త్రి

**నే**ను ప్లాట్ ఫారం మీదకు చేరుకోగానే రైలు బయలు దేరడానికి సిద్ధంగా వుంది. ఒక దగ్గర సీటు చూసుకుని కూర్చున్నాను. రైలు కదలగానే చప్పట్లు వినబడ్డాయి. 'ఎవర్ని చెప్పా' అని అటుచూస్తే ఒక వ్యక్తి అందర్నీ ఉద్దేశించి ఆ చప్పట్లు కొడుతున్నాడు!

## థ్రిల్ కలిగించే పాత్ర



**మీ**రు నమ్మండి, నమ్మకపోండి! రవీనా టాండన్ 'వాంప్'గా నటిస్తోంది. అదే సంగతి 'ఏంటమ్మా రవీనా? రాకేష్ మెహ్రా సినిమాలో నీ పాత్ర అంతా 'వాంప్' టైపేనట!' అంటే 'పాత్ర ఏంటి?' అంది. 'మీకివన్నీ ఎలా తెలుస్తాయి?' (తెలీకుండా ఎలా ఉంటాయి) అని గయ్యిమంది. వెంటనే కాస్త తగ్గి 'అసలా పాత్ర వాంప్ కానే కాదు. గొప్ప థ్రిల్ కలిగించే పాత్ర. అది గనుక నేను రిజక్ట్ చేసుంటే, అమితాబ్, మనోజ్‌బాజ్‌పాయ్‌లతో నటించే మహత్తర అవకాశం చేజారి పోయేది తెలుసా?' అని గారాలు పోయింది. కరెక్టే లెండి. నటిస్తూ మామూలు వేషాలకే పరిమితమై ఎలా ఉంటారు?

''**ఆ**...! చూడండి!.... పోలాపూరు దుప్పటి. బజార్లో అయితే రెండు వందల ఏభై, ఇక్కడ వందలూ కావు, ఏభైలూ కావు – మీరెంత పాడితే అంత! మాకు లాభం వస్తే... మాది... లేకపోతే ఒక ప్రజంట్... పాడండి! ఆ...!''

''అయిదు రూపాయలు!'' అని ఎవడో అరిచాడు.

''అయిదు రూపాయలు, రెండొందల ఏభై రూపాయల దుప్పటి... అయిదు రూపాయలు... అదరహో... అయిదుకీ, పదికీ, వందకీ రాదండి!...ఆ... అయిదు రూపాయలు.''

''ఇరవై రూపాయలు'' ఎవరో మళ్లీ అరిచారు.

''ఆ.... ఇరవై రూపాయలు. షాపులో అయితే ఎంతంటే అంత ఇచ్చి కొనేస్తారు. యిక్కడ... ఆహా... బావుంది... వందకీ, రెండొందలకీ... రాదండీ!''

''యాభై రూపాయలు.''

''ఓహో! యాభై రూపాయలట! రెండొందలైనా రాదండి!'' అని మడత పెట్టి, పాడిన వాళ్లందరికీ చెరో బాల్ పెన్నూ ప్రజెంట్‌గా ఇచ్చాడు.

అలా ఫాంటు పీసులూ, షర్టు పీసులూ వేలం వేస్తూ మూడు నాలుగు సార్లు అందరికీ, పెన్నులు, పెన్సిళ్లు ఫ్రీగా ఇచ్చాడు.

అలా ఉత్తినే వస్తువులు ఇచ్చేస్తుంటే అతనికేం లాభం? అని అనుకుంటున్నాను. తరువాత ఒక షర్టు పీసు తీశాడు. అందరి ముందూ విసిరి చూపెట్టాడు. చూడ్డానికి డాబుగా, మంచి ఫినిషింగ్‌తో బాగుంది.

''రెండు మీటర్లు... సార్! బజార్లో అయితే నూట యాభై రూపాయలు – మీ అదృష్టం. ఇక్కడైతే వందలూ, ఏభైలూ కాదు సార్! తీస్కోండి!'' అనగానే ఒకడు,

''పది రూపాయలు!'' అన్నాడు.

''హా...! పదికీ, వందకీ వచ్చే రకం కాదండి... ఆ... పదిరూపాలు పది రూపాయలు...'' అనగానే,

మరొకడు – '' ఇరవై'' అన్నాడు.

''బావుంది. ఇరవైకి తువ్వాలు కూడా రాదండీ... ఇరవై... ఇరవై...''

''యాభై'' అన్నాడు వేరొకడు.

'' ఎనభై'' అన్నాడు ఇంకొకడు.

''ఎనభైకీ- నూటికీ రాదండీ... ఎనభై... ఎనభై...''

''తొంభై'' అని ఒకడు రెచ్చిపోయాడు.

''తొంభై... తొంభై...అంటూ వేలంవాడు మూడు సార్లు అని మడతపెట్టి ఆ ఆఖర్న పాడని వాడికి ఇస్తూ డబ్బు ఇమ్మన్నాడు.

ఆ ఆసామి ముఖం చూడాలి! పాడినపుడు ఉన్న ఉద్రేకం ఇప్పుడు వున్నట్లు లేదు – ''యాభై'' రూపాయలు ఇస్తూ అందుకోబోయాడు.

'' ఏటిది? తొంభై తియ్యి'' అన్నాడు – వేలం వాడు.

'' నా దగ్గర అంతలేదు, యాభైకి ఇస్తే ఇయ్యి!'' అన్నాడు పాడినవాడు.


'' ఏం నాటకాలు ఆడుతున్నావా? పాడినంత తియ్యి!''

''నాకొద్దు!''

మరెందుకు పాడేవ్! పూరికినే ఇస్తే పెన్నో, పెన్సిలో తీసుకుందామనా? డబ్బక్కడ పెట్టు.''

ఇలా ఇద్దరికీ మాటామాటా పెరిగి పోతోంది. ఆలోపున మరో నలుగురు వచ్చి – వేలం పాడిన వాడి చుట్టూ మూగి భయపెడుతున్నారు. ఆ వేలం పాడిన వాడు అందరి వైపూ బిక్కమొగం వేసుకుని చూస్తున్నాడు. ఏ ఒక్కరూ సహాయానికి రాలేదు – వెనకేసుకు రాలేదు.

''నా దగ్గర అంతకన్నా డబ్బుల్లేవు.'' దీనంగా




మొహం పెట్టి అన్నాడు.

''లేకపోతే ఎందుకు పాడావ్... ఎలా ఇవ్వవో చూస్తాం... ఎలా రాబట్టాలో మాకు తెలుసు... బండి దిగు.. చూస్తాం'' అని భయపెడుతున్నారు.

''ఇచ్చేవయ్యా ఎందుకు తగువు? డబ్బులేకపోతే ఎందుకు పాడావు? మేమందరం పాడలేక పూరుకున్నామా!...'' అని అందరూ వాడినే తిడుతున్నారు.

వేలం వాడు చేస్తున్నది మోసమే అయినా – ముందర 'లాభం వుంటేనే ఇస్తాం.. లేకపోతే ప్రెజంట్ ఇస్తాం..' అని చెప్పి వేలం వేస్తున్నాడు కదా అంచేత ఏవరూ ఏమీ అనలేక పోయారు.

మొత్తం మీద వసూలు చేసి ఆ చొక్కాగుడ్డ వాడి మొహం మీద పడేసి వాళ్లు చక్కాబోయారు. వేలం పాడిన వాడు ఏడుపు మొహం పెట్టి కూర్చున్నాడు.

ఇదంతా అరగంట కాలక్షేపం అయింది.

తరువాత ఒక గుడ్డివాడు... హార్మోనియం వాయిస్తూ ''నీ వుండేదా కొండపై...'' అనే పాట పాడుతున్నాడు. అతనిని పట్టుకొని ఒక స్త్రీ... అడుక్కుంటోంది. కంపార్టుమెంటు అయ్యేసరికి ఆమె చేతి నిండా గుప్పెడు డబ్బులు చేరేయి – ఆమె అతనికే మవుతుందో తెలియదు.

ఆ తరువాత ఒక కుంటివాడు ''బాబూ ధర్మం... అమ్మా ధర్మం... కుంటోణ్ణి... ధర్మం చేయండి...'' అంటూ ఒక చంకన కర్రతో కుంటుతూ అడుక్కుంటున్నాడు.

'కాలు ఎలాపోయిందని' ఎవరో అడిగితే, ''రైలు కిందపడి తెగిపోయింది బాబూ! మరో ఆధారం లేదు...'' అని చెప్పేడు జాలిగా.

రైలుకింద పడి కాలు పోగొట్టుకున్నా – ఆ ఒక్క కాలితోనే మళ్లీ ఆ రైలులోనే అడుక్కుంటూ రైలు పరుగెడుతున్నపుడే ఒకబోగీలోంచి మరో బోగీలోకి దాటుకుంటూ వెళ్లిపోతున్నాడు. ఎంత సాహసం!



## విలన్ లక్షణాలు ఇవే!

***ఈ** మధ్య ఒక విలేకరి కోట శ్రీనివాసరావుని 'మంచి విలన్‌కి ఉండాల్సిన లక్షణాలేమిటి?' అనడిగేడుట. కోట నవ్వేస్తూ 'విలన్ అన్నాక మంచి ఏవిటండీ బాబూ! మహాచెడ్డ విలన్‌కి ఉండాల్సిన లక్షణాలేంటని అడగండి చెబుతా! అలాంటి విలన్‌కి ఉండి తీరాల్సింది శక్తిమంతమైన కళ్లు. క్రూరత్వాన్ని పూర్తిగా కళ్లల్లో చూపాలి. విలనిజమ్ కేవలం భావ వ్యక్తీకరణ ద్వారా, సంభాషణల ద్వారా, చేతల ద్వారా రాణిస్తుంది. మొదటి పద్ధతిలో నటుడు ఆరితేర గలిగితే మిగిలిన రెండిట్లో పూర్తిగా రససిద్ధి కలిగించ గలడు' అన్నాడు.*

వాడూ వెళ్లే సరికి ఆరటి పళ్ల అమ్మి పళ్లగంపతో వచ్చి అమ్ముకుంది. కొన్నవాళ్లు కొనుక్కుని... తిని... తొక్కలని కూర్చున్న చోటే పడేస్తున్నారు.

తరువాత ''జంతికలు.. సేగొడీలు.. బఠానీలు.. కాలక్షేపం.. బఠానీలు..'' అంటూ అమ్మకం మొదలు పెట్టాడు మరొకడు.

ఆ వెనకే - ''ఏపిన సెనక్కాయలు.. ఏపిన సెనక్కాయలు...'' అంటూ మరొకడు.... ఇలా జాతరలో వేషాల్లా ఒకరి తరువాత ఒకరు వస్తూ అమ్ముకుంటూ పోతున్నారు.

అందరూ ఎవరకి తోచినవి వాళ్లు కొనుక్కుని తినడం అయ్యాక, ఆ పొట్లం కాగితాలూ, వేరుసెనగ తొక్కలూ అన్నీ తిన్న దగ్గిర పడేస్తున్నారు. ఎవరూ పరిశుభ్రత గురించి ఆలోచించడం లేదు. కంపార్టుమెంటంతా చెత్తా చెదారంతో నిండి పరమ అసహ్యంగా ఉంది. పెద్ద స్టేషన్లు వచ్చినా రైల్వేవారు తుడిపించే ఏర్పాట్లు చేయరు! తలుపు దగ్గిరకెళితే దొడ్డికంపు! లోపల సిగరెట్ల కంపు - ఇలా దుర్భరంగా ఉంది.

అలాంటి సమయంలో పది పన్నెండేళ్ల కుర్రవాడు ఈతాకులతో చేసిన చిన్న చీపురు పట్టుకొని ఈ కొస నుంచీ పడిన తొక్కలనీ, చెత్తనీ తుడుస్తూ అందరి ముందూ చేయి చాపుతున్నాడు. ఇచ్చిన వాళ్లు ఇస్తున్నారు.

రేల్వేవాళ్లు పట్టించుకోక పోయినా ఎప్పటికప్పుడు ఇలా శుభ్రం చేయడం బాగానే ఉంది! ముష్టి ఎత్తుకోకుండా ఏదో ఇలా మంచిపని చేసి అడుగుతున్నాడు - అని అనుకున్నాను.

బోగీ కొసవరకూ తుడిచి బాగానే దండుకున్నాడు. బోగీ చివరి వరకూ తుడిచి స్టేషన్లో బండి ఆగగానే - ఆ చెత్తనంతటినీ తలుపు వారకు నెట్టేసి మరో బోగీలోకి వెళ్లిపోయాడు.

''అదేమిటీ అలా చేశాడు! ఆ చెత్తని కింద పడేయక!'' అని అనుకున్నాను. తర్వాత ఒకడు భుజానికి ఒకసంచీ తగుల్చుకొని చేత్తో కొన్ని పుస్తకాలు పట్టుకొని ''తెలుగు, ఇంగ్లీషు, తెలుగు- హిందీ- పుస్తకాలు, స్త్రీల పాటలు, దండకాలు, ముగ్గుల పుస్తకాలు, కథల పుస్తకాలు'' అంటూ అమ్ముకుంటూ వెళ్లాడు. వాడి దగ్గర వేరే పుస్తకాలు వున్నాయి గానీ, ప్లాట్‌ఫారం మీద ఏజెంట్లు అమ్మే, పేపర్లు, మేగజైన్లు, పత్రికలూ మాత్రం లేవు.

మళ్లీ స్టేషను వచ్చాక మరొక చిన్నకుర్రాడు చీపురుతో ఎక్కాడు. అప్పటికి బోగీలో అంత చెత్త లేదు. ఏం తుడుస్తాడు చెప్మా! అని అనుకుంటున్నాను. అంతలో ఆ కుర్రవాడు ఇంతకు క్రితం తలుపు వెనకాల తోసిన చెత్తను బైటకు తీసి దాన్ని తోసుకుంటూ తుడుచుకుంటూ అడుక్కోవడం మొదలెట్టాడు.

ఈ సంగతి ఎవరూ పట్టించుకోలేదు. యథాప్రకారం ప్రతిబెంచి దగ్గరా యిచ్చింది పుచ్చుకుని బోగీ రెండో కొసన మళ్లీ తలుపు వెనక ఆ చెత్తని తోసేసి స్టేషను రాగానే దిగిపోయాడు!

అది చూసి 'అమ్మ! వీడి అసాధ్యం కూలా!' అనుకున్నాను. తనలాంటి మరో సోదరుడికి జాగ్రత్తగా ఆ చెత్తను దాచి తనవంతు సహాయం తను చేస్తున్నాడు.

నేను దిగవలసిన స్టేషను రాగానే దిగి ప్లాట్‌ఫారం మీద నడుస్తున్నాను. ఇలాంటి అమ్మకాల వాళ్లు ఎందరో కనిపించారు! కానీ ఒకరు ఎక్కిన బోగీలో అదే వ్యాపరం చేస్తున్న మరొకరు ఎక్కలేదు! అలాగే ముష్టివాళ్లు కూడా ఒకళ్ల కొకళ్లు పోటీ పడటం లేదు! పుస్తకాలమ్మేవాడూ, ప్లాట్‌ఫారం మీద బుక్‌స్టాల్‌లో వున్న పుస్తకాలు అమ్మడం లేదు. వేలం పాట పాడేవాడు ఒకడే అయినా పేచి వచ్చినపుడు మరో నలుగురు సపోర్టు వచ్చారు! పాటలు పాడే గుడ్డి వాడిని తీసుకు వెళ్లే ఆడమనిషి అతని భార్య కాకపోవచ్చు! అది వాళ్ల మధ్య కుదుర్చుకున్న ఒప్పందమేమో!

ఇదంతా ఆశ్చర్యంగా ఉన్నా వాళ్లలో వాళ్లకున్న ఐకమత్యానికీ కుదుర్చుకున్న ఒప్పందాలకీ మెచ్చుకోక తప్పదు!

